
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

గురువారం 24 ఏప్రిల్ 2025


## విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది





- విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతోనే సమాజం బాగుపడుతుంది
- విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి సూచికరమైన భోజనం వడ్డించాలి.
- మాసాయిపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలతో భోజనం చేసిన

: కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 4లో

## జూన్ 2 నుండి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు

- 2025 ఆర్ ఓ ఆర్ భూభారతి చట్టం ద్వారా సమస్యల పరిష్కారం

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

## భూ సమస్యల తక్షణ పరిష్కారం కోసం భూభారతి చట్టం

: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి



మిగతా 8లో



## చీటింగ్ కేసులో అఘోరీ మాత అరెస్టు

- 14 రోజుల రిమాండ్
- కంది సెంట్రల్ జైలుకు తరలింపు




కంది సూర్య మేజర్ న్యూస్.....చీటింగ్ కేసులో పోలీసులు అరెస్టు చేసిన అఘోరీ మాత అలియాస్ శ్రీనివాస్‌ను బుధవారం ఉదయం చేవెళ్ల కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి ఆమెకు 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం ఆమెను సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైలుకు తరలించారు.ప్రస్తుతం అఘోరీ జైల్లోనే రిమాండ్ పరంగా ఉన్నారు. రిమాండ్‌కు సంబంధించిన కాగితాలు పూర్తిచేసి జైల్లోకి పంపించారు. అయితే ఆమెకు ప్రత్యేకంగా భిన్నమైన జీవనశైలి ఉండడంతో, ఇతర ఖైదీలతో కలసి ఉంచితే సమస్యలు ఏర్పడతాయేమో అనే ఆందోళన జైలు అధికారుల్లో నెలకొంది.ఆమె 14 రోజులు ఇక్కడే ఉంటుందా, లేక మరో జైలుకు తరలించబడుతుందా? అన్నది ఇంకా స్పష్టత లేదు.

## భూ సమస్యలపై భూ భారతి చట్టం తో ఆప్పీల్ కు అవకాశం



మిగతా 8లో




- భూభారతితో రైతుల కు మేలు : జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం. మను చౌదరి

సూర్య
www.suryaa.com
గురువారం
24 ఏప్రిల్ 2025

# నేటి నుండి వేసవికాలం శిక్షణ శిబిరాలు ప్రారంభం



మద్దూర్/మేజర్ న్యూస్ : నేటి నుండి మద్దూరు మండలంలోని రేబర్తి జడ్పీహెచ్ఎస్, గాగిలాపూర్ యుపిఎస్ పాఠశాలలో వేసవికాలం శిక్షణ శిబిరం ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి ఎంఈఓ జి వరదరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా విద్యాధికారి మౌఖిక ఆదేశాల ప్రకారం వేసవి కాలంలో ఈనెల 24 నుండి మే 4వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో ఉపాధ్యాయ బృందం స్వచ్ఛందంగా పాల్గొంటుందన్నారు. ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థులకు చేతివ్రాత, చిత్రలేఖనం, రంగవల్లి, డ్యాన్స్, పాటలు, మంచి అలవాట్లు, దేశభక్తి, నైతిక విలువలు, ఎన్ సి సి, కరాటే, కనీస గణిత సామర్థ్యాలు, స్పోకెన్ ఇంగ్లీష్, కవిత్వం, పద్య గద్య రచనలు, యోగ, జీవన నైపుణ్యాలు, అనే అంశాల మీద విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందంచే విద్యార్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యాధికారి ఎంఈఓ వరదరాజు కోరారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



రామయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం పరిధిలోని లక్ష్మాపూర్, తొనిగండ్ల గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ భాదే చంద్రం, పిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిందని, అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. అన్నదాతలు పండించిన రైతులకు క్వింటాలకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల పండించిన ధాన్యం దళారులకు విక్రయించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పార్టీ ఓ బి సి జిల్లా అధ్యక్షులు మల్లన్న గారి నాగులు, కాంగ్రెస్ నాయకులు చింతల యాదగిరి, అరుణ్ కుమార్, ప్రశాంత్, కాసుల వెంకటేశం, రాగుల శ్రీనివాస్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో బీజేవైఎం అధ్యక్షుడు ఎంపిక లొల్లి

### - బీజేవైఎం అధ్యక్షుడు రేస్ లో ప్రశాంత్ ముదిరాజ్

కొండాపూర్ మేజర్ న్యూస్ : బారతీయ జనతా యువమోర్చా కొండాపూర్ మండలం అధ్యక్షుడు ఎంపిక బిజెపి పార్టీకి కొత్త తలనొప్పిని తెచ్చి పెట్టినట్లు కనిపిస్తోంది. కొండాపూర్ మండల బీజేవైఎం అధ్యక్షుడు కోసం ప్రశాంత్ ముదిరాజ్, విష్ణువర్ధన్ ల మధ్య తీవ్ర పోటీ నెలకొందని చెప్పవచ్చు. కొండాపురం మండల బీజేవైఎం అధ్యక్షుడిగా ప్రశాంత్ ముదిరాజును ఎంపిక చేయాలని పార్టీ ముఖ్య నేతలంతా ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ప్రశాంత్ ముదిరాజ్ ఎంపిక చేసే పార్టీ బలపడుతుందని కొంతమంది బిజెపి నాయకులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. మండల పార్టీ అధ్యక్షుడికి



కొంతమంది నేతలకు బీజేవైఎం అధ్యక్షుడు ఎంపికపై మల్లగుల్లాలు పడుతున్నట్లు ప్రశాంత్ ముదిరాజ్ పార్టీ పగ్గాలు అప్పగిస్తే బిజెపి బలోపేతం చెందుతుందని బిజెపి ఎదగకుండా చేయడమే లక్ష్యంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు, కొండాపూర్ కు చెందిన ఒక కీలక నేత వ్యవహరిస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ముఖ్య నేతల వ్యవహారంతో బీజేపీ పార్టీ కొండాపూర్ మండలంలో బలపడకుండా పోతుందని పార్టీలో చేరడానికి సైతం కొంతమంది అనాసక్తి చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరి కొండాపూర్ మండలం బిజెపి అధ్యక్షుడిగా ప్రశాంత ముద్దే రాజుకు అవకాశం దొరికిందా లేదా వేచి చూడాలి.

## శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి : నీలం మధు ముదిరాజ్

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు నీలం మధు ముదిరాజ్ బుధవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముదిరాజ్ సంఘం సభ్యులు నీలం మదుకు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించి మెమొంటోస్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీపెద్దమ్మ తల్లి దీవెనలు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఇండ్ల కనకయ్య,మాజీ సర్పంచ్ ఐలం శివ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డమైనరవీందర్,నాగులపల్లి నర్సింలు,రెడ్డమైన కనకయ్య,గ్యారమైన స్వామి బాబు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ నంద్యాల బాల్ రెడ్డి కుమారుడి వివాహానికి బుధవారం మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోరాజశేఖర్ రెడ్డి, చిన్న శంకరం పేట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు సుధాకర్ రెడ్డి,పప్పుల కిష్టారెడ్డి,భాస్కరరావు, అబ్దుల్ అజీజ్, దయాకర్, బిజ్జా సంపత్, ఆకుల మహేష్, నాయిని లక్ష్మణ్, పెంటయ్య, సిద్ధ రాములు, వెంకట స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## అలింకా సంస్థ వారి ఆధ్వర్యంలో దివ్యాంగుల పరికరాలు అందజేత..



రామాయంపేట మేజర్ న్యూస్ : అలింకా సంస్థ వారు దివ్యాంగులైనటువంటి విద్యార్థులకు ముందస్తుగా క్యాంపులను నిర్వహించి వివిధ రకాల పరికరాలను దివ్యాంగులకు అందించడం జరుగుతుంది.దీనిలో భాగంగా నిజాంపేట మండలానికి సంబంధించిన విద్యార్థులకు వివిధ రకాల పరికరాలను మండల విద్యాధికారి యాదగిరి,చేతుల మీదుగాబుధవారం విద్యార్థులకు అందజేశారు. దివ్యాంగులుగా ఉన్నటువంటి విద్యార్థులు ఫిజియోథెరపీ సేవలను కూడా ఉపయోగించుకోవాలన్నారు. ఇలాంటి సేవలను అనుదినం అందిస్తున్న ఐ ఈ ఆర్ పి లు నరేష్,రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వారి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం






రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్, తిప్పనగుల్ల గ్రామాలలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి నిర్వాహకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని రైతులు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ లక్ష్మి, స్వరూప,అధ్యక్షురాలు నర్మద,వివోఏ మంగా,మంజుల, వాణి,సాగరిక, మమత,గౌరీ రేణుక,లావణ్య,మంగలి పల్లి యాదగిరి,మల్లేశం గౌడ్, నాగులు,స్వామి,ఎల్లం,బుష్ రెడ్డి, రమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో బుధవారం గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామంలో 12.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామన్నారు. సీసీ రోడ్లకు సహకరించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావి పల్లి రవీందర్ రెడ్డి,మసూద్అలీ,భాస్కర్ గౌడ్,రంగా రమేష్,నెరేళ్ల భిక్షపతి. కిష్టయ్య.కైరంకొండ బాలయ్య.రత్నగారి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకూడదు : పిఏసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి



మద్దూర్/మేజర్ న్యూస్ : రైతుల దళారులను ఆశ్రయించి ఎవరు మోసపోకూడదని పిఏసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి అన్నారు. మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మద్దూరు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుండి రాష్ట్ర ప్రభుత్వం కల్పించే మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు అధికారులు సెంటర్ నిర్వాహకుల సూచనలను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ధాన్యాన్ని విక్రయించే లబ్ధి పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం అట్టి ధాన్యాన్ని తూకం వేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలు తడవకుండా టార్పాలిన్ కవర్లు అందించినట్లు తెలిపారు. సన్న రకం దాన్యం పండించిన రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన తర్వాత వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి టోకెన్ నెంబర్ ఇచ్చిన తర్వాత తూకం వేయడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం దాన్యం పండించిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందించే బోనస్ ను రైతులు సదివినియోగం చేసుకోవాలన్నారు.గ్రామాలలో కురిసే అకాల వర్షాల పట్ల రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలన్నారు. ఈ సమావేశంలో సీఈవో శ్రీధర్, సిబ్బంది ఉపేందర్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న శంకరంపేట లో న్యాయ విజ్ఞానం పై అవగాహన సదస్సు




చిన్నశంకరంపేట మేజర్ న్యూస్ : చిన్నశంకరంపేట మండల కేంద్రంలో బుధవారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సఖి కేంద్రం, షీ టీం, న్యాయవిజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు న్యాయవాది కరుణాకర్, న్యాయవాది ఆకుల శ్రీనివాస్, సఖి కేంద్రం అధికారి రేణుక, షీ టీం అధికారి గంగమణి, హాజరయ్యారు. అనంతరం సేవాధికార సంస్థ సభ్యులు న్యాయవాది కరుణాకర్ మాట్లాడుతూ, ఆడవారిపై లైంగిక వేధింపులు, దాడులు, మానభంగాలు హత్యలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన, వరకట్నం కోసం వేధించిన, మెదక్ పట్టణంలో ఉన్న సఖి కేంద్రానికి వెళ్లి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అనంతరం సఖి కేంద్రం అధికారి రేణుక మాట్లాడుతూ, ఆడవారిపై భర్త పెత్తనం చలాయిస్తూ వరకట్నం కోసం భార్యలను వేధిస్తున్నారని, ఆడపిల్లల అక్రమ రవాణా వంటిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. షీ టీం, సఖి కేంద్రం వద్దకు సహాయం కోరుతూ వచ్చిన బాధితులకు ఉచితం గా కౌన్సిలింగ్ ఇచ్చి వారికి భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక, గంగమని, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారామచంద్రస్వామి పునః ప్రతిష్ట మహోత్సవాలు

## - కన్నుల పండుగగా ధ్వజస్తంభం ప్రతిష్ట - హాజరైన తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని రామాలయంలో సీతారామచంద్రస్వామి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ఆలయం ముందు ధ్వజస్తంభం ఏర్పాటు కన్నుల పండుగగా నిర్వహించారు.. తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి సీతారామచంద్రస్వామి విగ్రహ పునః ప్రతిష్ట.. ధ్వజ స్థంభం యంత్ర ప్రతిష్ట.. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని.. మానవసేవ మాధవ సేవ అని ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.. తల్లిదండ్రులను దైవ సమానులుగా పూజించాలని భక్తులకు సూచించారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడిచి మానవ జన్మను సార్థకత చేసుకోవాలని పేర్కొన్నారు.. ఉదయం నుండి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు చేశారు.. కాగా టీటీడీ పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి విజయపాల్ రెడ్డి.. స్థానిక నాయకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో మహిళలు యువకులు ప్రజలు ఉత్సవాలలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.. కాగా ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు.. విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ బాధ్యులు ఉత్సవాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి స్వప్న కనకరాజు.. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వేసవి సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి : ఆకునూరులో ఏఏపీసీ సమావేశం



చేర్యాల ఏప్రిల్ 23 : వేసవి సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్య తెలిపారు. అకునూరు గ్రామంలోని స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు అయోధ్య, ఏఏపీసీ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. వేసవి సెలవుల సందర్భంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో పిల్లలను బయట ఎక్కువగా తిరగనివ్వకుండా చల్లటి ప్రదేశంలో ఉండేటట్లు చూడాలన్నారు. బావులు, చెరువుల వద్దకు పిల్లలు ఈతలకు వెళ్లకుండా చూడాలన్నారు. పెద్దలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వార్షిక పరీక్షల రిజల్ట్ పై విద్యార్థుల ఉత్తీర్ణతను తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, రాధాబాయి, ప్రేమ్ కుమార్, సమ్మయ్య, రాజయ్య, సరోజినీ దేవి, భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు సంపత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండల ఎస్సై, కే శ్రీకాంత్ కు సన్మానం చేసిన మండల కాంగ్రెస్ శ్రేణులు.



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్: వట్టిపల్లి మండలానికి నూతనంగా వచ్చినఎస్సై కే శ్రీకాంత్ ను మండల కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో సన్మానించినారు . నాయకులు మాట్లాడుతూ,లా అండ్ఆర్డర్ విషయంలో మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా, పరిపూర్ణంగా సహకరిస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు. యువకులు, పాల్గొన్నారు.

# ఐకేపీ కేంద్రాల్లో హమాలీ కార్మికులు, రైతుల అవస్థలు



చేర్యాల : చేర్యాల మండలంలో పలు గ్రామాలలో ఐకెపి సెంటర్లలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రోజులు గడుస్తున్నా కనీస వసతులు త్రాగునీరు, పనిచేస్తున్న సమయంలో హామలిలకు ప్రమాదం జరిగినప్పుడు ప్రధమ చికిత్సకు అవసరమైన సామాగ్రి లేకపోవడం, వడ్లు కాంటలు పెట్టి లోడ్ చేసేందుకు లారీల కోసం హామాలి కార్మికులు, రైతులు ఎదురుచూసే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికీ కొన్ని గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం విచారకరం. గ్రామాలలో కొనుగోలు కేంద్రం ప్రారంభమైనా కొద్దిరోజులే అవుతున్నా లారీలు సరైన సమయంకు రాక వర్షాలు పడుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హామాలీ సంఘం వారు కాంటలు పూర్తిచేసి లారీల కోసం రోజు మొత్తం మార్కెట్లోనే ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ఐకెపి సెంటర్లో పనిచేసే సీఏలు, లారీ సంఘం వారు సమన్వయం చేసుకొని సకాలంలో కొనుగోళ్ళను వేగవంతం చేసి లారీలు వచ్చే విధంగా ఉన్నత అధికారులతో మాట్లాడాలని రైతులు, హామాలీ సంఘం వారు కోరుతున్నారు.

# పోతుల బొగుడ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

## ఆవరణలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని పోతుల బొగుడ గ్రామంలో గల ,ఉన్నత పాఠశాల ,ఆవరణలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా, పది లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు బుధవారము ప్రారంభించినారు .సిసి రోడ్డు వేయడానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు ,మంత్రి దామోదర రాజనర్సింహకు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, ఏఎంసీ డైరెక్టర్ హబీబ్, భార్గవ్, మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్రంథాలయ నిర్మాణ పనులు త్వరితిగతిన పూర్తి చేయాలి - జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి



రేగోడు మేజర్ న్యూస్: రాజా రామ్మోహన్ రాయ్ ఫౌండేషన్ నిధులతో చేపడుతున్న గ్రంథాలయ నిర్మాణ పనులను బుధవారం రేగోడులో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరితిగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ వంశీకృష్ణ, లైబ్రేరియన్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రేకుల ఇంటిలో సహపంక్తి భోజనం చేసిన

## : రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ , జిల్లా కలెక్టర్ , ఎం.మనుచౌదరి

✦ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం ✦ సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమైనది ✦ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం ✦ హామీలు అన్నీ అమలు చేస్తాము
✦ ప్రజాదరణ చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక అనవసరపు రాద్ధాంతాలు చేస్తున్నాయి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రతి పౌరుడు సన్న బియ్యం తినాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండుగ నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందనీ రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.బుధవారం రోజున జిల్లా పరిధిలోని కోహెడ మండలంలోని తలారి చంద్రయ్య మల్లవ్వ ఇంట్లో జిల్లా కలెక్టర్ మను చౌదరి తో పాటు మండల పార్టీ నాయకులు అందరం కలిసి వారింట్లో భోజనం చేయడం సంతోషంగా ఉందని మంత్రి మాట్లాడుతూ అన్నారు. మల్లవ్వ మంచి భోజనం పెట్టిందనీ, వారిది రేకుల గుడిసె అని తెలిపారు.



వారికి ఇందిరమ్మ ఇళ్లు కావాలని అడిగారనీ, వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఒకవైపు సన్న బియ్యం మరోవైపు ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డులు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో నాణ్యమైన భోజనం



అందించడానికి మెస్ చార్జీలు ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం , ఉద్యోగ నియామకాలు చేశాం, సన్న వడ్లకి 500 బోనస్,ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనీ చాలా కార్యక్రమాలు కొనసాగిస్తుందనీ పేర్కొన్నారు. సన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు.దేశంలో తెలంగాణలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు అనవసరపు రాద్ధాంతం చేయరాదని తెలిపారు. దీనిని కూడా మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునేలా కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు చెప్తే బాగుంటుందన్నారు. ఎవరు హక్కుదారులు ఎవరు వాటదారులు అనే సందర్భం కాదన్నారు. సన్న బియ్యం తింటున్న ప్రజలకు ఇంకా ఏవిధంగా మేలు చేయాలనే ఆలోచిస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని మండిపడ్డారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

● విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతోనే సమాజం బాగుపడుతుంది
● విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి సూచికరమైన భోజనం వడ్డించాలి.
● మాసాయిపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలతో భోజనం చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....విద్యాభివృద్ధికి రాష్ట్రం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం మాసాయిపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను కలెక్టర్ సందర్శించి పాఠశాలలో లోని వంట గదులు, వాష్ రూం లలో పరిశుభ్రత ను పరిశీలించారు. స్టోర్ రూం ను , స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు.సరుకుల సరఫరాలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు



స్టోర్ రూమ్, కిచెన్ షెడ్, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం తరగతి గదులలో 9వ తరగతి విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కు క్వాలిటీ విద్య అందేలా చూడడంతో విద్యకు ప్రాధాన్యతనిస్తేనే సమాజం బాగుపడుతుందనీ...ప్రతి కుటుంబం పరిశుభ్రత, విద్యార్థుల భద్రతపై దృష్టి సారించాలని తెలిపారు విద్యార్థులకు



మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం వడ్డించాలి. సూచించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ జ్ఞాన జ్యోతి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 25న భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన

మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూర్ దూల్మిట్ట మండల మండల కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంపై జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో ఈనెల 25న రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మద్దూర్ తహసిల్దార్ ఏజి రహీం, దూల్మిట్ట తహసిల్దార్ సింహాచలం మధుసూదన్ లో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్ లో 11:30 గంటలకు దూల్మిట్ట మండల కేంద్రంలో ని రైతు వేదికలో 9 గంటలకు ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి రైతులు ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామాల ప్రజలు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజా ప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# సమస్యల పరిష్కారానికి సహకరించండి బీహెచ్ఈఎల్ యాజమాన్యానికి విన్నవించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ పరిధిలో బిహెచ్ఇఎల్ భూములకు సంబంధించి నెలకొన్న వివాదాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిహెచ్ఇఎల్ ఈడి భరణి రాజాకు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం బీహెచ్ఈఎల్ పరిశ్రమలోని అడ్మిన్ కార్యాలయంలో రామచంద్రాపురం డివిజన్ సంబంధించిన ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులతో కలిసి యాజమాన్యంతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ప్రధానంగా.. ఈఎస్ఐ చర్చి సమీపంలో గల బీరప్ప గుడిని బిహెచ్ఇయల్ పరిశ్రమ భూమిలో ఉందంటూ సంబంధిత అధికారులు తొలగించడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు బాంబే కాలనీ సమీపంలో ప్రహరీకి అనుకొని గత దశాబ్దాల కాలంగా స్థానిక పాడి రైతులు పశువుల కొటాలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వీటిని సైతం తొలగించాలని ఇటీవల బెల్ అధికారులు నోటీసులు అందించారని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. రాయసముద్రం చెరువు సమీపంలో గల మసీదు నిర్మాణం సైతం బెల్ పరిధిలో ఉందంటూ అధికారులు ఇటీవల తాకీదులు జారీ చేశారని పేర్కొన్నారు. పై మూడు అంశాల్లో యాజమాన్యం వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా బీరప్ప గుడి అంశంలో కూల్చివేసిన స్థానంలో తిరిగి దేవాలయం నిర్మించడంతోపాటు విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. పాడి రైతుల అంశంలో మానవీయ కోణంలో స్పందించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన బెల్ ఈడి భరణి రాజా.. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కురుమ సంఘం అధ్యక్షులు నరసింహ, పుర ప్రముఖులు ఊరెళ్ళ రాజు, ఐలేష్, కరిక సత్యనారాయణ, అంజన్న, యాదగిరి, గోవింద్, మల్లేష్, కుమార్, నరసింహ, లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలి - పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిఏసిఎస్ రత్నాకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలకు విరక్తి ఏర్పడి ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారన్నారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై ప్రజలు దుమ్మెతి పోస్తున్నారు. కెసిఆర్ భాహిరంగ సభ ద్వారా దేశ రాజకీయాల్లో చర్చ జరుగుతుందన్నారు. కెసిఆర్ సభ కోసం ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారన్నారు. కెసిఆర్ ప్రజల మనిషి అని ప్రజల మంచి కోసం ఎంత దాకా అయినా పోరాడుతారని ఈ సందర్భంగా అన్నారు.

# భూ భారతి పై రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న

**: రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి , పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్, ఏం.మను చౌదరి**

● గ్రామ రెవెన్యూ అధికారుల నియామకం ● భూముల పంచాయితీలు ఉండరాదు
● భూదార్ తీసుకొస్తున్నాం ● ధరణితోనే భూ సమస్యలన్నీ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం భూములకు సంబంధించి ధరణి చట్టం ద్వారా ఇబ్బందులు పడుతున్నారని లక్షల మంది పిటిషన్ పెట్టుకున్న ధరణి లొసుగులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన విధముగా కొత్తగా భూ భారతి చట్టాని తెచ్చినట్లు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.బుధవారం రోజున జిల్లా పరిధిలోని కొహెడ మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి పై రైతు అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతి మండలంలో భూ భారతి పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులకు భూ భారతి ద్వారా చట్టం అమలు చేస్తున్న వాటిపై అడిషనల్ కలెక్టర్ వివరణ ఇచ్చారు. గతంలో తెల్ల కాగితాల పై



రాసుకున్న కాగితాలు ,రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నాయి. భూముల ధరలు పెరిగిన తర్వాత ఒకరి భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకోవడం.. రిజిస్ట్రేషన్ చేసిన చేయలేదనడం లాంటివి 2014 తరువాత జరిగాయన్నారు. గ్రామాల వారిగా గతంలో రెవెన్యూ రికార్డులు ఉండేవనీ, ఎవరి భూమి ఎవరు కొనుక్కుంటున్నారు అని మొత్తం డీటెయిల్స్ రెవెన్యూ రికార్డుల్లో ఉండేవన్నారు. ప్రతి గ్రామంలో భూములకు సంబంధించిన సమాచారాన్ని గ్రామ రెవెన్యూ అధికారి ఉండాలని 10 వేల పోస్టుల నియామకం జరుగుతుందన్నారు.
రాష్ట్రంలో భూముల పంచాయితీ ఉండకూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తండ్రి భూమి నా పేరుకు రాసుకోవడానికి కూడా రికార్డుల్లో కనిపించడం లేదు అంటూ, ఈ చట్టం అమలు ద్వారా గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు లేకుండా హద్దులతో సహా అన్ని రకాల భూ వ్యవస్థకు ఒక పద్ధతిగా ఇది ఉపయోగపడుతుందన్నారు. భూ హక్కులపై ఆధార్ లాగ భూధార్ ఇస్తామన్నారు గ్రామాల్లో చదువులేకున్న భూముల పై అవగాహన ఉన్నవారు ఉంటారనీ, నిజాం ప్రభుత్వం నుండి ఇప్పటిదాకా భూ చట్టాలు ఏమున్నాయి అని ఉందన్నారు. అందులో దరిద్రమైన చట్టం ధరణి.. దాని ద్వారానే సమస్యలు వచ్చాయన్నారు.పరంపోగు భూములు ,ప్రభుత్వ భూములు తీసుకున్న వారి లెక్కలు తీయండి దానిని అభివృద్ధి కోసం వాడండన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎక్కడైనా ప్రభుత్వ భూమి కబ్జా



చేశారు అంటే ప్రభుత్వం ఆ భూమి గుంజుకుంటుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం ఆ భూములను తీసుకొని వాటిని అభివృద్ధికి వాడదామన్నారు. భూములపై ఏమైనా సమస్య ఉంటే వచ్చి అడగండి సలహా ఇవ్వండనీ సూచించారు .ప్రజాస్వామ్యంలో అందరం భాగస్వామ్యులమని తెలిపారు. అందరి భాగస్వామ్యంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందన్నారు. చెప్పిన అన్ని కార్యక్రమాలు చేస్తున్నామని, కొంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయనీ,ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తామన్నారు.
జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ...ఈ నెల 30 వరకు భూ భారతి



చట్టం పై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.14 ఏప్రిల్ 2025 నుండి భూ భారతి చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టంలో రైతులకు పట్టెదారులకు ఇబ్బంది కలుగకుండా చూడడం జరిగిందన్నారు.తహశీల్దార్ నిర్ణయం తీసుకున్నప్పుడు రైతుకు అన్యాయం జరిగితే ఆర్డీవో కు గానీ కలెక్టర్ కు గానీ అర్జీలు పెట్టుకుంటే విచారణ చేస్తారని అన్నారు.శాశ్వత ఐ డి కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్, కొహెడ మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతి రెడ్డి, బోయినీ నిర్మల తో పాటు రైతులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల ప్రాణాలకు కారణం కావద్దు :తోగుట సీఐ లతీఫ్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : రోడ్లపై ధాన్యాన్ని ఎండ పోసి ఇతరుల ప్రాణాలకు కారణం కావద్దని తోగుట సీఐ లతీఫ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్ప కనపడక వాహనదారులు ఢీకొని మరణించి, గాయాలైన సంఘటనలు పలు మండల చోటు చేసుకున్నట్లు తెలిపారు. బావి దగ్గర,ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం ఆర పెట్టుకోవడానికి ఏర్పాటు చేసుకోవాలన్నారు.నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావద్దు అన్నారు. పోలీస్ సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మొదలైన తాగునీటి సమస్యలు

**- పట్టీ పట్టనట్లు అధికారుల తీరు. - సర్పంచులు లేకపోవడమే ముఖ్య కారణం.**



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామాల్లో తాగునీటి సమస్య గ్రామాల్లోఅధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. వేసవికాలం ప్రారంభ దశలోనే నీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు అల్లాడిపోతున్నారు. గుక్కెడు నీటి కోసం నీటి పంపుల వద్ద గంటల తరబడి ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. తమ గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యారు పంచాయతీ, అసలే సర్పంచ్ పాలన పూర్తయి చాలా రోజులవుతుంది ప్రత్యేక అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వేసవి కాలం ప్రారంభంలోనే తాగునీటి సమస్య తీవ్రమైంది. మంచినీటి కోసం కొల్చారం మండల గ్రామాల్లో ప్రజలు అల్లాడిపోతున్నారు. రోజుకు పది నిమిషాలు కూడా నల్ల నీళ్లు రాణి వైనం గుక్కెడు నీటి కోసం నీటి సింగల్ ఫేస్ మోటార్ల వద్ద గంటల తరబడి ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. తమ గోడు పట్టించుకునే నాధుడే కరవయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించి తమ ఇబ్బందులను తొలగించాలని వేడుకుంటున్నారు.

# జూన్ 2 నుండి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు

**● 2025 ఆర్ ఓ ఆర్ భూభారతి చట్టం ద్వారా సమస్యల పరిష్కారం : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



చిన్న శంకరంపేట:మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆర్ ఓ ఆర్ 2025 భూ భారతి చట్టం తో భూ సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 వ తేదీ నుండి గ్రామాల్లో మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో తమ రెవిన్యూ సిబ్బంది తో సదస్సు లు నిర్వహిస్తామాన్నారు ప్రజలు సదస్సు లో హాజరై తమ సమస్యలను దరఖాస్తు రూపంలో తహసీల్దార్ కు అందజేసి పరిష్కారం పొందాలన్నారు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేట మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో ఆర్డిఓ రమాదేవి, తహసిల్దార్, అబ్దుల్ మనన్, ఏడిఏ విజయనిర్మల, ఎంపీడీఓ దామోదర్ ఎం ఏ ఓ లక్ష్మి ప్రవీణ్ రైతులు ప్రజాప్రతినిధులు తో కలిసి అవగాహన సదస్సు లో పాల్గొన్నారు చట్టంలో పొందుపరిచిన అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు.భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని,గతంలో జరిగిన కొన్ని చట్టాలు, సర్వేలు, పాస్‌బుక్‌లు, ఆర్.ఓ.ఆర్ చట్టం వంటి చర్యలను గుర్తుచేశారు.ఈ చట్టాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిప్రారంభించారు.చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గతంలో ధరణి ద్వారా మన జిల్లా టాప్ 5లో ఉండగా,భూ భారతి చట్టంతో ప్రక్రియలు త్వరగా పూర్తిఅవుతాయనితెలిపారు.ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని,తెలిపారు.భూభారతిలో 6



మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని వివరించారు.భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.గడువు తర్వాత ఆటోమేటిక్ గా మూటేషన్ జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు.గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తామన్నారు.భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని,రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతుల ఆత్మీయ చుట్టం

**– అధికారాల వికేంద్రీకరణ – పారదర్శకత,జవాబుదారితనమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం – భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఈ చట్టం ముఖ్య ఉద్దేశం– ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయి – సాదా బై నామాలకు పరిష్కారం : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.బుధవారం చౌటకూర్ మండలంలోని జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు భూభారతి చట్టంపై సందేశం, రైతులకు వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందిం చిందన్నారు. ఈ చట్టం రైతులకు ఆత్మీయ చుట్టం అన్నారు. పారదర్శకత జవాబుదారితనం ఈ చట్టం లక్ష్యమన్నారు.భూ సమస్యలను శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఈ చట్టాన్ని రూపొందించిందనీ అన్నారు.రైతులకు ఉచిత న్యాయ సేవలు న్యాయ సలహాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. సాదా బైనామాలు పరిష్కరించబడతాయన్నారు. ఎంతోమందిమేధావులు,అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు. భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని,గతంలో జరిగిన కొన్ని చట్టాలు, సర్వేలు, పాస్‌బుక్‌లు, ఆర్.ఓ.ఆర్ చట్టం వంటి చర్యలను గుర్తుచేశారు.ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు.ఈ చట్టాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని, దీనివల్ల ఏ సమస్యకు,ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదని అన్నారు. భూభారతిలో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభం గా దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంటుందని వివరించారు.భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.గడువు తర్వాత ఆటోమేటిక్ గా మూటేషన్ జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు.గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తామన్నారు.భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని,రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు, రెవెన్యూ అధికారులు,ప్రజా ప్రతినిధులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామోజీ పల్లి గ్రామానికి చెందిన సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీ నుండి మరియు బిజెపి పార్టీ నుండి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని పాలనతో విసిగిపోయి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మెల్యే గారిని అడిగితే మా ప్రభుత్వంలో దేనికి గ్యారెంటీ లేదు అని చెప్పడంతో ఈ ప్రభుత్వమే గ్యారెంటీ లేదు ఎవరికి గ్యారెంటీ లేదు అని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గారు ఈ కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న వీరోచిత పోరాటానికి ఆకర్షితులై గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని గులాబీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే గారు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,మాజీ వైస్ ఎంపీపీ రమేష్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు యాదుళ్ళ,మాజీ ఎంపీటీసీ యాకూబ్,మాణిక్యం రెడ్డి, మాజీ సర్పంచ్ విఠల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దత్తు, సీనియర్ నాయకులు సుభాష్, కిషన్ సెట్ నాయకులు ఉప్పరీ సాయిలు, దంతేల రాజు, అనంతరావ్, జక్కరయ్య ,భూమేష్, సాయిలు, లక్ష్మణ్, కృష్ణ, కన్నయ్య, చిట్టబోయిన శ్రీశైలం, సాయిలు, సాయికృష్ణ,పలంచ లక్ష్మయ్య, నగేష్, మహేష్, ఉప్పారి హన్మంతు, వడ్ల సతీష్, రామగల్ల బాలకృష్ణ, తదితులున్నారు.

# నూతనంగా నిర్మించిన మాత శిశు సంరక్షణ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు

## – ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అన్నపూర్ణ



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ పట్టణంలోని నూతనంగా నిర్మించిన మాత శిశు సంరక్షణ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు జిల్లా ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అన్నపూర్ణ చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గజ్వేల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన మాత శిశు సంరక్షణ ఆసుపత్రిలో గత కొన్ని రోజుల నుంచి ఓపిసేవలు మాత్రమే కొనసాగిస్తున్నామని బుధవారం నుండి పూర్తిస్థాయిలో వైద్య సేవలు, సర్జరీలు అన్ని రకాల ఆపరేషన్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఈ సేవలు ప్రజలందరూ వినియోగించుకోవాలని అలాగే ఇంతకుముందు జిల్లా ఆసుపత్రిలో ప్రసూతి సేవలు ఉండేవి అవి మాత శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రిలోకి వెళ్లడం జరిగింది గతం లో జిల్లా హాస్పటిల్ లోజనరల్ సర్జరీలు కేసులు ఇక్కడ ఉంటాయని మిగతా సంబంధించినవి అన్నీ కూడా మాత శిశు సంరక్షణ కేంద్రం ఆస్పత్రిలో జరుగుతాయని బుధవారం ఆరు ఆపరేషన్ లు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క మార్పును ప్రజలు గమనించాలని మా దగ్గరికి వచ్చే పేషెంట్స్ ప్రజల సహకారం ఉ ంటే ఇంకా మరెన్నో సేవలు అందించడానికి ప్రయత్నం చేస్తామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ జయశ్రీ, డాక్టర్లు రాము, సాయికిరణ్, జ్యోతి, త్రివేణి, మంజుల, నర్సింగ్ సూపర్డెంట్ సువర్ణ, స్వరూప రాణి, ఫార్మసిస్టులు నర్సింలు, శ్రీనివాస చార్యులు, హెల్త్ అసిస్టెంట్ వాసుదేవ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# బూసరెడ్డి పల్లి అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే



మునిపల్లి : మండలంలోని భుసారెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉ పాధ్యాయులు రమణ కుమార్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ శైలజ హాజరై మాట్లాడారు. తల్లితండ్రులు పిల్లలను ప్రతి రోజు సమయం ప్రకారం అంగన్‌వాడీ కేంద్రా లకు పంపాలని చెప్పారు. కేంద్రాల్లో పిల్లలకు విద్యతో పాటు ఆట పాటలు కూడా నేర్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం అంగన్‌వాడీ నుంచి ఒకటో తరగతికి వెళ్తున్న పిల్లలకు టీసీలు, గిఫ్ట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అనంతలక్ష్మి, మాధురి, అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ ఖాజా మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు .

# టీ జంక్షన్ చౌరస్తాలో బైకు చోరీ




కొల్చారం మేజర్ న్యూస్...... మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి ఏడుపాయలకు వెళ్లే దారిలో టీ జంక్షన్ వద్ద టీఎస్ 35 డి 4293 గల గ్లామర్ బైక్ చోరీకి గురయ్యింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.టీఎస్ 35 డి 4293 గల గ్లామర్ బైక్ ఏప్రిల్ 21 సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఏడుపాయల టీ జంక్షన్ వద్ద పార్కు చేసి మెదక్ వెళ్లి వచ్చేసరికి బైకు కనిపించడం లేదన్నారు. ఆ ప్రాంతం చుట్టుపక్కల వెతికిన దొరకపోవడంతో కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ కి తెలపడంతో ఎస్ఐ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చోరీ జరిగిన ప్లస్ లో బ్లూ కలర్ బైక్ లేకపోవడం అదే ప్లస్ లో రెడ్ కలర్ ఏపీ 23 ఏజే 6299 బైక్ ఉందని ఎస్ఐకి బాధితుడు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.ఉన్నాయి.టీఎస్ 35 డి 4293 గల బ్లూ కలర్ గ్లామర్ బైక్ పై ప్రెస్ అని ఉంటుంది. ఈ బైక్ ఎక్కడైనా కనిపించిన ఫోన్ నెంబర్ 8712657919 కొల్చారం ఎస్సై కి సంవత్సరం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: ఒంటిపై పెట్రోల్ పోసుకొని గాయాలతో చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాక గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.ఏఎస్సై సంగన్న కథనం ప్రకారం...గ్రామానికి చెందిన అవుసుల శ్రీకాంత్ (24) స్వర్ణకారుడుగా పని చేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఈ నెల 21న రాత్రి ఇంట్లో భార్య, తల్లికి మధ్య సంసార విషయంలో చిన్నపాటి గొడవ చోటు చేసుకుంది.ఇద్దరిని ఏమి అనలేక మనస్తాపం చెందిన శ్రీకాంత్ వంటింట్లోకి వెళ్లి అక్కడ ఉన్న పెట్రోల్ ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు.వెంటనే గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మే-రకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లో పరిశుభ్రమైన ధాన్యాన్ని అందించి మద్దతు ధర పొందాలి

**- ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం - రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే మద్దతు ధరకు విక్రయించుకోవాలి**
**- ధాన్యం కొనుగోళ్లలో కోతలు విధిస్తే కఠిన చర్యలు - ధాన్యం కొనుగోళ్లు, తేమ శాతం, విక్రయాలు, అకాల వర్షాలపై రైతులకు అవగాహన కల్పించాలి : జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

కౌడిపల్లి మేజర్ న్యూస్: రైతులు కొనుగోలు కేంద్రాల్లో పరిశుభ్రమైన ధాన్యాన్ని అందించి మద్దతు ధర పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం కౌడిపల్లి మండలంలోని మహమ్మద్ నగర్ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, రైతుల చిరునామా, ఫోన్ నంబరులను సరైన విధంగా నమోదు చేయాలని, అధిక సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, అకాల వర్షాల దృష్ట్యా వాతావరణానికి అనుగుణంగా తగిన జాగ్రత్త చర్యలు ముందుగానే చేపట్టాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహించాలని రైతులు ధాన్యాన్ని పరిశుభ్రంగా చేసి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడమే కాకుండా రైతు ఖాతాలో నగదు జమ అయ్యేంతవరకు అధికారులు బాధ్యత వహించాలన్నారు. అదే విధంగా ధాన్యం విక్రయాలపై రైతులకు పూర్తిస్థాయిలో



అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు సూచనలు ఇస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం

## ఉచిత న్యాయ సహాయం : కలెక్టర్ క్రాంతి వల్లూరు

కంది సూర్య మేజర్ న్యూస్.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం – 2025 పై అవగాహన కల్పించేందుకు కంది మండల రైతు వేదిక వద్ద నిర్వహించిన రెవెన్యూ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,





రెవెన్యూ అధికారులు, రైతులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. భూముల సరిహద్దులు పక్కాగా నిర్ణయించనున్నట్టు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందన్నారు. భూ వివాదాల పరిష్కారానికి ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



భూములపై యాజమాన్య హక్కులను పూర్తిగా రైతులకే కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంలోని ముఖ్యాంశాలను వివరించారు. భూ సమస్యలపై నివేదికలు స్వీకరించి, బాధితులకు తగిన సలహాలు, సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, పలువురు రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే మేధో సంపత్తి

**- డాక్టర్ నిఖత్ అంజుమ్, ప్రిన్సిపాల్**



గజ్వేల్ మేజర్ న్యూస్ : పుస్తక పఠనంతోనే మానవ మేధాశక్తి వికాసం చెందుతుందని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనామస్) ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ పేర్కొన్నారు. స్థానిక గజ్వేల్ బాలుర హబ్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనామస్) లో లైబ్రేరియన్ డా. వి. వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక మరియు కాపీరైట్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శనని ఆమె ప్రారంభించి ప్రసంగించారు. పుస్తక పఠనంతోనే విద్యార్థులలో పరిపూర్ణ వ్యక్తిత్వం పెంపొందుతుందని తెలిపారు. నేటి ఆధునిక కాలంలో యువత సెల్ ఫోన్, ఇంటర్నెట్, టీవీ, సినిమా వంటి మాధ్యమాలకి బానిసలై పెడదోవపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వాటిని కేవలం తమ విజ్ఞానాభివృద్ధి కొరకు మాత్రమే వాడుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా వర్ధమాన రచయిత డాక్టర్ రాజిరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పుస్తకం ఓ మంచి నేస్తం అని, పుస్తకాలని చదవడం వలన ఎన్నో గొప్ప విషయాలను తెలుసుకోవచ్చు అని తెలిపారు. పుస్తకాలు చదవడం వలన జ్ఞానాన్ని సంపాదించడమే కాకుండా, మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు.

తన రచన వ్యాసంగంలో ఎదురైన స్వీయ అనుభవాలను వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.గణపతి రావు మాట్లాడుతూ.. పుస్తక పఠనాన్ని తల్లిదండ్రులు, పెద్దలు బాధ్యతగా స్వీకరించి పిల్లలతో చిన్నప్పటి నుండే చదివించాలని సూచించారు. కళాశాల గ్రంథాలయాధికారి డాక్టర్ వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యునెస్కో వారి సూచనలతో ప్రపంచ వ్యాప్తంగా 1995 నుండి ప్రపంచ పుస్తక మరియు కాపీరైట్ దినోత్సవాన్ని



నిర్వహిస్తున్నారని, ప్రజలలో పఠనాసక్తిని పెంపొందించడానికి వీటిని నిర్వహిస్తు న్నారన్నారు. మహనుభావుల విజయగాథలు, ఆత్మకథలు, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతాయని తెలిపారు. పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని సంపాదించి ఎందరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. అందరూ కనీసం రోజులో కొంత సమయమైనా ఒక్క పుస్తకమైనా చదవాలనీ సూచించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన విద్యార్థులను, అధ్యాపకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.గణపతి రావు, డాక్టర్ మహేందర్ రెడ్డి, గ్రంథాలయాధికారి డాక్టర్ వి.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు డాక్టర్ ఎస్. మహేందర్, డాక్టర్ ఎం. అలివేలు, డాక్టర్ వై.రామచంద్రం, డాక్టర్ లక్ష్మీనరసయ్య, డాక్టర్ పెద్దిరాజు, డాక్టర్ పి.కవిత, నరేష్, శివ శంకర్, వెంకటరమణ, చాంద్, ఖలీలు తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

## బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.



సంగారెడ్డి,మేజర్ న్యూస్ ప్రతినిధి..... కాశ్మీర్‌లోని ప్రహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు సంగారెడ్డి పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ బీజేపీ శాఖ మరియు జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షుడు ద్వారకా రవి మాట్లాడుతూ, "ఈ దాడి పిరికిపందల చర్య. దీనికి పాల్పడినవారిని ఎన్‌కౌంటర్ చేయాలి. బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలంటే కఠిన చర్యలు అవసరం," అని పేర్కొన్నారు. డాక్టర్ రాజు గౌడ్ మాట్లాడుతూ, "ఇది భారతీయుల మనసులపై జరిగిన దాడి. బీజేపీ దీన్ని తగిన విధంగా ప్రతిదీ–యబోతున్నది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం," అన్నారు. దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కసిని వాసు గారు మాట్లాడుతూ, "ఈ చర్య భారతీయుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం. దీనికి దేశం సముచిత ప్రతీకారం తీసుకుంటుంది," అన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ మాజీ కౌన్సిలర్లు మందుల నాగరాజు, నాయకోటి రమేష్, పట్టణ కార్యదర్శులు ద్వారక శివ, అజయ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తులసి ప్రకాశ్ రెడ్డి, సీనియర్ నాయకులు యశ్వంత్, మురళీధర్ రెడ్డి, పవన్, రవిశంకర్, గురునాథ్, మల్లేశం, ఎల్లన్న, గోవింద్, బాబా చారి, శ్రీకాంత్, సాయి రెడ్డి, అభి, శివ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వీట్స్, పండ్లు పంపిణీ

గజ్వేల్ మెజర్ న్యూస్ : శ్రీ చైతన్య ఎడ్యుకేషన్ ఇన్స్ ట్యూట్ వెస్ట్ జోన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోఇటీవల విడుదల అయిన జె ఈ ఈ మెయిన్స్ ఫలితాలు విడుదల అయిన సందర్భంగా ఆల్ ఇండియా లెవెల్ లో తెలంగాణ విద్యార్థులు సాధించిన





మొదటి ర్యాంక్, ఓపెన్ క్యాటగిరి లో 100 లోపు 10 ర్యాంకులు, మరియు 500 లోపు 31 ర్యాంకులు సాధించిన సందర్బంగా భారీ ర్యాలీ నిర్వహించి పలువురికి స్వీట్స్ అందజేశారు అనంతరం ప్రభుత్వ దవాఖానాలలో పేషెంట్స్ కు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా శ్రీ చైతన్య కళాశాల ఏ, జి, ఎం, తాటి రాంబాబు,డీన్ బాలకృష్ణ,సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ ఏం, రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా శ్రీ చైతన్య కళాశాలలో విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందని,ఇంటర్ మీడిఎట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు,విద్యార్థిని విద్యార్థుల కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటన లో భాగంగా ఈ రోజు గజ్వేల్ లో ర్యాలీ నిర్వహించి, పలువురికి స్వీట్స్ పంపిణీ చేసి,ప్రభుత్వ దవాఖాన లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని,ఈ ప్రాంతం నుండి ఎంతో మంది విద్యార్థులు శ్రీ చైతన్య విద్యాసంస్థల లో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు శ్రీ చైతన్య విద్యా సంస్థలలో చేరాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏరియా ఇంచార్జ్ తాడి,సుభాష్, ప్రిన్సిపాల్స్ చంద్ర శేఖర్ రెడ్డి, రాంప్రసాద్,శ్రీధర్,పి ఆర్ ఓ మల్లేశం తదితరులు పాల్గొన్నారు .

## భూ సమస్యల తక్షణ పరిష్కారం కోసం భూభారతి చట్టం : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి



మునిపల్లి మేజర్ న్యూస్ః బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన,పేదల భూ సమస్యల తక్షణ పరిష్కారం కోసం భూభారతి చట్టం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం నాడు సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు.ఏ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం అంబేద్కర్ ఆశయ సాధన, పేద ప్రజలు తమ భూ సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా భూ భారతి చట్టం అమలు చేస్తుందన్నారు. నూతన భూ చట్టం తో భూ సమస్యలు పరిష్కారం కాబోతున్నాయని రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చన్నారు.రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు



తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో గంగా భవాని, ఎంపీడీఓ హరినందన్ రావు, ఏవో అనితరెడ్డి, ఎంఈఓ భీంసింగ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, ఆర్ఐ సురేష్, ఏఈఓలు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాలు, వ్యర్థా జలాలు వదిలే కాలువలను పరిశీలించిన పిసిబి అధికారి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పారిశ్రామిక వాడలో పరిశ్రమల ఘన వ్యర్థాలు, రసాయన వ్యర్థా జలాలు పరిశ్రమలు వదులుతున్న ఘటనకు సంబంధించిన స్థానికుల ఫిర్యాదు మేరకు పిసిబి యంత్రాంగం స్పందించింది.బుధవారం పిసిబి ఈ ఈ కుమార్ పాఠక్ ఆదేశాల మేరకు పిసిబి ఏ ఈ ఎస్ అధికారులు రవీందర్ ఘన వ్యర్థాలు పారబోసిన స్థలాన్ని, వ్యర్థా జలాలు వదులుతున్న కాలువలను, పరిశ్రమల ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ మేరకు పిసిబి అధికారి ఈ ఈ కుమార్ పాటక్ మాట్లాడుతూ... ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించే విధంగా ఇలాంటి చర్యలకు పాల్పడితే సదరు పరిశ్రమలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పక్కనున్న పలు పరిశ్రమలు కూడా తనిఖీ చేయడం జరిగిందని, ఘన వ్యర్థాలు పారబోసిన ప్రాంతాన్ని, వ్యర్థా జలాల శాంపిల్స్ సేకరించామని తెలిపారు. నిర్మానుష్య, బహిరంగ ప్రదేశాల్లో పరిశ్రమల వ్యర్థా జలాలు, ఘన వ్యర్థాలు పారబోయడం సరైంది కాదని హెచ్చరించారు.ఘటనపై ఉన్నతాధికారులకు నివేదించి తగువిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై భూ భారతి చట్టం తో ఆప్పీల్ కు అవకాశం

### ◆ భూభారతితో రైతుల కు మేలు : జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం. మను చౌదరి

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. బుదవారం రూరల్ మండలం రాఘవాపూర్ రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను అడిషనల్ కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే






వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా భూ భారతి చట్టం తో అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్లవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే ఎమ్మార్వో విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సదానందం, జడ్పి సిఈఓ రమేష్, ఎమ్మార్వో వెంకటేష్, ఆర్టీఏ మెంబర్ లక్కరసు సూర్య వర్మ, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన గాయత్రి ని అభినందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ సాధించిన బొబ్బిలి గామ గ్రామానికి చెందిన ఏ.గాయత్రి ని ఎమ్మెల్యే నివాసం లో అభినందించి శాలువాతో సన్మానించి పూల మాలతో సత్కరించి స్వీట్ తినిపించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్. ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చిన గాయత్రిని ఎమ్మెల్యే అభినందించి వారి తల్లిదండ్రులను సన్మానించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, బొబ్బిలిగామ మాజీ సర్పంచ్ కుమార్, కొండాపూర్ మండలం పార్టీ అధ్యక్షులు విటల్, గోవర్ధన్ రెడ్డి, విజయ్ కుమార్, హరీష్, శ్రీధర్, రాకేష్, నందు, శివాజీ, అనిల్ కుమార్, కృష్ణారెడ్డి, సలువుదిన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గదుల్లోకి కలెక్టర్ అడుగు...

### ఆశలతో నిండిన రోజు



కంది సూర్య మేజర్ న్యూస్.... వేసవి ఎండల్లో పాఠశాల పిల్లలు లేకపోయినా... కంది మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల ఆ ప్రాంగణం సందడిగా మారింది. కారణం ౹ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాఠశాల పర్యటన. కొత్తగా నిర్మించిన గదుల పరిశీలనకు వచ్చిన ఆమె అడుగుపెట్టిన వేళ, స్కూల్ ప్రాంగణం సందడిగా మారింది అదనపు గదులను పరిశీలించిన తర్వాత కలెక్టర్ మాట్లాడుతూ, “ఇలాంటివే కావాలి... మున్ముందు పిల్లలకు మెరుగైన భవిష్యత్తు ఇవ్వాలంటే ఇలాంటి శ్రద్ధ అవసరం. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో ఉంది. కానీ పిల్లల సంఖ్య పెరగాలి. అందుకే వచ్చే విద్యా సంవత్సరానికి ముందు నుంచే ప్రణాళిక అవసరం” అన్నారు.ఆమె మాటల్లో స్పష్టంగా కనిపించింది ౹ బలమైన విద్యా వ్యవస్థకే బలమైన సమాజం పునాది. “విద్యార్థులకు సమానత, గౌరవం కలిగించేందుకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు సమయానికి అందాలి” అని ప్రత్యేకంగా పేర్కొన్నారు.ఈ పర్యటనలో ఆర్డీఓ రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఇతర సిబ్బంది ఆమెకు మద్దతుగా ఉన్నారు. పిల్లల ఊహల్లో ఒక కలెక్టర్ వచ్చి మాట్లాడటం ఓ పండుగ లాంటిది. కానీ ఈ రోజు కలెక్టర్ మాటల్లోనే వారికి భవిష్యత్తుపై నమ్మకం వచ్చింది.

## నేడు వెల్దుర్తిలో భూభారతి చట్టంపై అవగాహన

### - పాల్గొననున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



వెల్దుర్తి, మేజర్ న్యూస్...మండల కేంద్రమైన వెల్దుర్తిలో రైతు వేదికలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ కృష్ణ బుధవారం తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి పాల్గొంటారన్నారు. రైతులు, ప్రజా ప్రతినిధులు, ఎన్జీవో సంఘాల నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు అవగాహన సదస్సుకు హాజరు కావాలని ఆయన కోరారు.

## 13 మందిని కరిచిన వీధి కుక్కలు

### - శాంతినగర్‌లో కలకలం



సంగారెడ్డి,మేజర్ న్యూస్...... సంగారెడ్డి మున్సిపాలిటీ నాల్గవ వార్డు పరిధిలోని శాంతినగర్ కాలనీలో బుధవారం ఉదయం వీధి కుక్కలు అల్లర్లేసాయి. ఒకేసారి మూకగా వచ్చి స్థానికులను కరిచిన ఘటనలో 13 మందికి గాయాలయ్యాయి. కుక్కలు దాడి చేయడం చూసిన ప్రజలు భయభ్రాంతులకు లోనై పరుగులు తీశారు.గాయపడిన వారిని స్థానికులు వెంటనే సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం అందిస్తున్నారు. కుక్కల దాడికి ఎక్కువగా చిన్నపిల్లలు, వృద్ధులు గురయ్యారు. కొందరికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ ఘటన నేపథ్యంలో శాంతినగర్‌లో ఆందోళన నెలకొంది. “మున్సిపాలిటి అధికారులకు విజ్ఞప్తి చేసినా కుక్కల సమస్యపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు,” అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల నియంత్రణ కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ తక్షణం స్పందించాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రముఖులు పేర్కొంటున్నారు. వీధి కుక్కల దాడులు నివారించేందుకు శ్వాన నియంత్రణ బృందాలు రంగంలోకి దిగాలని, అవసరమైన స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నారు.

# భూ వివాధరహిత తెలంగాణ కోసమే భూభారతి చట్టం

## : భూ సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ,ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్ర పరిధిలోని ఎన్ కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం భూమి హక్కుల రికార్డు -2025 మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ డి.మాదురి నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ భూమి హక్కులు భద్రం భూసమస్యల సత్వర పరిష్కారం రైతుల మేలు కోసం ప్రజాపాలనను చరిత్ర ఆత్మక మార్పు ఈ భూభారతి అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం తీసుకున్న ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాది మంది విజ్ఞప్తుల మేరకు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లో భాగంగా ధరణి పోర్టల్ ను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు భూభారతి చట్టంలో తీసుకువచ్చిన మార్పులను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించి రైతులను చైతన్యం చేయాలని ఆయన కోరారు అధికారులు తప్పు చేస్తే సహించేది లేదన్నారు నిజాంపేట్ మండల పరిధిలోని చాలా గ్రామాలలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వలన అనేక సమస్యలు ఉన్నాయని ఈ సమస్యలన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెచ్చిన భూభారతితో ఈ సమస్యలన్నీ తీరిపోతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు ఖేడ్ ఆర్డివో అశోక్ చక్రవర్తి మరియు మండల రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు నిజాంపేట్ మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాజకీయ రంగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలనీ వికలాంగులకు 15000 పెన్షన్ చెల్లించాలి

## - మేలో వరంగల్లో రాష్ట్ర మహాసభలు : బి ఎన్ పి ఆర్ డి జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్




పుల్కల్ మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పుల్కల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ ఎన్పి ఆర్డిపి అధ్యక్షులు తుడుం రాజేందర్ మాట్లాడుతూ దేశంలోని చత్తీస్గడ్ పశ్చిమబెంగాల్, రాజస్థాన్ రాష్ట్రాల తరహాలో వికలాంగులకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలని, అతి తీవ్రమైన వికలాంగులను గుర్తించేందుకు సర్వే నిర్వహించి వారికి ప్రత్యేకంగా 15 వేల పెన్షన్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయస్థాయిలో వికలాంగులకు వివిధ రాష్ట్రాల్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్న ఉమ్మడి రెండు తెలుగు రాష్ట్రాల్లో కల్పించడం లేదన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు ఇస్తామన్న హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. మే 23 నుంచి 25 వరకు వరంగల్ లో మూడు రోజులపాటు రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలకు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. అతిథిరమైన వికలాంగుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు షఫీ మాట్లాడుతూ 2016లో వికలాంగుల చట్ట ప్రకారం ప్రతి జిల్లాలో ప్రత్యేక సర్వే చేసి అతి తీవ్రమైన వికలాంగులను గుర్తించాలని చట్టం చెబుతున్న ఇంతవరకు అమలు చేయడం లేదన్నారు. సంగారెడ్డి మినహా మిగతా ఏ జిల్లాలో ఈ సర్వే జరగడం లేదన్నారు. అతి తీవ్రమైన వికలాంగులను గుర్తించి ఆసరా పెన్షన్ ఇప్పించాలని, ప్రతి సంవత్సరం నెలకు 6000 మెడికల్ కిట్లను అందజేయాలని డిమాండ్ చేశారు. దక్షిత దక్షిణ భారతదేశంలో ఎక్కడ కూడా వెన్నుముక వికలాంగులకు పునరావస కేంద్రం ఏర్పాటు చేయలేదని, ఎంపీ ఆర్డీ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ 6000 పెన్షన్ పెంచుతూ ఇందిరమ్మ ఇండ్ల లో వికలాంగులకు ప్రత్యేక కోట రాజీవ్ యువ వికాస్ లో వికలాంగులకు ఐదు శాతం కేటాయించలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని, అందులో భాగంగానే రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

# శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి జీవిత చరిత్ర బయలు నాటకం



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలంలోని గట్టుపల్లి (షాహెద్నగర్) గ్రామంలో, తేదీ 24-4-25 గురువారం నుండి, 04-05 -25 ఆదివారం వరకు (శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి చరిత్ర) నాటకము ప్రదర్శించబడును.

**కథా సంగ్రహము** తేదీ 24 -4-25 గురువారం రాత్రి పోలేరమ్మకు బోనాలు. దేవతల సభ .వీరంబొట్లయ్య జన్మించుట. వీరప్పయ్య పశువులుకాయుట.గుహలో కూర్చో ని,కాలజ్ఞానం రాయుట.

తేదీ 26, 4 ,25 శనివారము 2వ రాత్రి, నవాబుకు ,మద్య మాంసములను, మధుర పక్వాన్నములుగా మార్చి, మహిమలు చూపించుట. చనిపోయిన తిమ్మారెడ్డిని బ్రతికించుట.

28 -4 -25 సోమవారం 3వ రాత్రి. రెడ్డిలకు కాలజ్ఞానం బోధించుట. ఎరుక చెప్పుట. స్వాముల వారికి గోవిందాంబకు కళ్యాణము.సిద్దయ్యకు ఉపదేశము చేయుట.

30-4 -25 బుధవారం 4వరాత్రి. కడప నవాబు దర్బారు. స్వాములవారుమహిమలు చూపి, నవాబుకు కాలజ్ఞాన బోధన చేయుట. సిద్దయ్యకు షడ్చక్రములు చూపించుట. కక్కయ్య భార్య కడుపు కోసి దేవతలను చూచుట.

02 ,05- 25 శుక్రవారం 5వ రాత్రి. స్వాములవారు సమాధి అగుట. సిద్దయ్య పూలను తీసుకొని వచ్చి సమాధి వద్ద విలపించుట. నాలుగు పూజా వస్తువులు తీసుకొని, సిద్ధప్ప ముడుమాలకు చేరుట.

04-05- 25 ఆదివారం 6వరాత్రి, సిద్దయ్య పాపారావు గారికి కాలజ్ఞానం బోధించుట. సిద్దయ్యకు అచ్చంబిబితొవివాహము. పోతులూరయ్య సమాధి కదిలించి తపస్సు భంగము చేయుట. సిద్దయ్య జీవ సమాధి అగుట.

ఆరు రోజులు ప్రదర్శించబడే ఈ బయలు నాటకమును, భక్తిశ్రద్ధలతో కని, విని. ఎరిగి, ఆనందపడగలరని,గట్టుపల్లి (షాహెద్ నగర్) గ్రామ ప్రజల కోరిక.

ఆహ్వానించువారు .

గట్టుపల్లి, షాద్నగర్ గ్రామ ప్రజలు./ నాటకమండలి.

మండలం వట్టిపల్లి, జిల్లా సంగారెడ్డి.

# భక్తి శ్రద్ధలతో ఘనంగా తుల్జాభవాని మాతకు బోనాలు



పుల్కల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్దారెడ్డిపేట గ్రామంలో 3వ రోజు తుల్జాభవాని మాత జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఉత్సవాలలో భాగంగా వేద బ్రాహ్మణులు కుంకుమార్చన, ఆకు పూజ,పుష్పర్చన, హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలలు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షతో అమ్మవారికి బోనాలను సమర్పించారు. అనంతరం ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. కాళకారులు ఎల్లమ్మ దేవి వీది నాటకం ప్రదర్శించారు.

# తూప్రాన్ లో ఉగ్రవాదులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

## జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడి ఘటన కు నిరసన

తూప్రాన్:మేజర్ న్యూస్ : తూప్రాన్ లో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా హిందూ ధార్మిక సంస్థలు భారీ ర్యాలీ నిర్వహించారు. హిందూవులు స్వచ్ఛందంగా పాల్గొని జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడి ఘటన కు నిరసన తెలిపారు. మంగళవారం జమ్మూ కాశ్మీర్లో హిందూ సోదరులపై జరిగిన క్రూరమైన సంఘటన నేపథ్యంలో బుధవారం సాయంత్రం తూప్రాన్ మహంకాళి దేవాలయం నుంచి చేతికి నల్ల రిబ్బన్ లు కట్టుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా హిందూ బంధువులందరూ ఏకమై నిరసన ప్రదర్శన లో భాగస్వాములయ్యారు. తూప్రాన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జీ.శివానందం ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, బండారు దుర్గారాజు యాదవ్, స్వర్గం వెంకట నారాయణ, తాటి విఠల్, కే.వేణుగోపాల్, భాస్కర్, రామునిగారి మహేష్ గౌడ్, అర్.అశోక్ కుమార్ గౌడ్, ఆడేపు మధుసూదన్, బొంది రమేష్ గౌడ్, దోమలపల్లి ఆంజనేయులు, మామిండ్ల శ్రీశైలం, నాగులపల్లి సిద్ధిరాములు యాదవ్, పోల శ్రీనివాస్ గుప్త, కోడిప్యాక సంతోష్ గుప్త, పసుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా అఘోరీని ఏ బ్యారక్లోనూ ఉంచలేం

## : జైలు అధికారులు

సంగారెడ్డి,మేజర్ న్యూస్.... కేసులో అరెస్ట్ అయిన మహిళా అఘోరీ మాతను సంగారెడ్డి జైలు అధికారులు ఉక్కుపాదం వేసి తిరస్కరించారు. లింగ నిర్ధారణ స్పష్టంగా లేకపోవడంతో, ఆమెను ఏ బ్యారక్లోనూ ఉంచలేమని వారు స్పష్టంగా తెలిపారు. దీంతో అధికారులు ఆమెను తిరిగి పోలీసులకు అప్పగించారు. ఒక మహిళను మోసం చేసిన కేసులో అరెస్ట్ అయిన ఈ అఘోరీకు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. కానీ జైలు అధికారులు ఆమెను స్వీకరించేందుకు నిరాకరించడంతో, ఆమెను తిరిగి న్యాయస్థానానికి తీసుకెళ్లారు.అఘోరీ లింగ నిర్ధారణ కోసం వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల టీమ్ పూర్తి వైద్య పరీక్షలు నిర్వహించి, లింగ స్పష్టత అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఆమెను హైదరాబాదులోని చంచల్గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది.ఈ సంఘటన జైలు వ్యవస్థలోని నిబంధనలు, లింగ గుర్తింపులపై జరుగుతున్న చర్చలకు మరో ఉదాహరణగా నిలుస్తోంది.